శ్రీరస్తు.

శ్రీమంగళాద్రి నృసింహస్వామివారి స్తోత్రం.

ఇది

వింజమూరి వీరరాఘవాచార్యులగారిచే రచియింపబడి

వారిచేతనే పరిష్కరింపఁబడి

ఆర్యవైశ్య ముద్రాక్షరశాలలో

శ్రీయుత శనగపల్లి శ్రీరామమూర్తి గుప్తగారిచే

ముద్రింపబడి.

శ్రీయుత శనగపల్లి వరదరాజస్వామి గుప్తగారిచే


ప్రచురింపబడియె.

గుంటూరు.

[illegible] [illegible] రు 0-0-[illegible]

శ్రీమతే రామానుజాయనమః.

శ్రీమంగళాద్రి నృసింహస్వామివారి స్తోత్రం



తే॥ గీ॥ గురువరుల దలంచి మ్రొక్కి సద్గురులగొలిచి
శ్రీయతీంద్రుని యామునదోయజాక్షు
నాధుశఠవైరి సైన్యధినాధుగొల్చి
లక్ష్మినారాయణుల స్తుతులందనసింతు॥ ౧

తే॥ గీ॥ హరియునే దేవి భ్రూక్షేపహర్షములను
గాంచిసృష్ట్యాది లీలలగడపుచుండు
నట్టినిత్యానపాయినియై వసించు
పద్మనిలయనులక్ష్మిని బ్రస్తుతింతు॥ ౨

తే॥ గీ॥ తనహరిత్వంబు ప్రజలకుదగగజూప
నృహరిరూపంబుదాల్చుచు నిబుబుత్రిందు
తననఖాగ్రంబులను బీరుదానవారి
పద్మనిలయాపతిని నాత్మ బ్రస్తుతింతు 3

తే॥ గీ॥ జగములన్నియుఁదనయందు జంచలింప
జగము లేతన కాధారమగుటజూపి
విశ్వపతియంచు వేదముల్ వినుతిసేయ
దగినహానకనరసింహుఁ దలతునాత్మ। ౪

తే॥ గీ॥ ప్రకటరోమవశంబునఁ బ్రబలదైత్యు
నముచినివధించి తద్రోమశమనమునకో
నాఁగుడతోయ మెప్పుడునా నిదీవు
నృహరిరూప ధరాజీవనృహరి పాఁ

ఆ॥ వె॥ ఆత్మ చక్రనేమి నావిర్భవించియు
భక్త జనులనార్తిఁ బారదోలి
తనదు కరుణ జనులు మనముల నెఱుఁగంగ
నృహరి దేవు గొలుతు నెమ్మమున॥ ౭

ఆ॥ వె॥ దాసజనుల దోమతతిని భోగ్యముగాఁగఁ
గైకొనియెదననుచు గలజనులకుఁ
బలుకురీతి తుర్యవర్ణజనుల్ సేయు
పానకంబుఁ గ్రోలు పరమపురుష॥ ౮

ఆ॥ వె॥ మొసలివాతబడుచు మొఱవిడు గజమును
రక్షణంబు సేయఁ బక్షివాహ
తక్షణంబ వచ్చి తగ రక్షించిన
నారసింహదేవ నన్ను గావు॥ ౯

ఆ॥ వె॥ నాథనీదుపాద నళినంబులందున
భక్తి గలుగనిమ్ము పద్మనేత్ర
మంగళాద్రిదేవ మహితపాననృసింహా
నీదుమూర్తి జూపు నెమ్మి దేవ॥

కం॥ కౌతుకమొదవూర్పుత శ్రీ
పతి, ఖండగుతోడకంబు బాగుగ భజన
మ్మతిఁజూడగ గ్రోలుచునగ
మతిదయచేదానులకిడు హరినాకెపుడున్॥ ౧౦

కం॥ శేషముదానులకిచ్చెదు
వేషంబది గాకపగను విడువగవలెనే?
తోషముమంగళగిరిహరి
వేషముగల దేవదేవ వేడదనిన్నున్॥ ౧౧

ఉ॥ సంగరరంగమందు రిపుజాలము నోర్చిన తాపమొక్కని
యంగములందుఁగ్గి యనవార్ద్రసుచందనలేపముం దేడా
సింగపుమెట్టు భద్రగిరిఁ జేరి నదీజలమెప్పుచూ చెదా
మంగళశైలవాసగుడమర్దిత తోయముద్రావజాహారీ॥ ౧౨

ఉ॥ పాపములెల్లబాప, ముని- భావములుల్లసిలంగ జేయ, సం
తాపముఁ జేయు దానవుల- దర్పమడంప, నివాసమందితా
రూపునమానిరతిణకు- రూఢిగదత్తవటప్రసుమాలికిక
దాపునమంగళాద్రితటి- తావునఁగ్గొనియాదిదర్ హారీ॥ ౧౩

మ॥ అలఁగారీశ విరించి వజ్రిముఖ దేవాళుల్మనుల్ సిద్ధులుఁ
జలజాతాడ్ సిన్నుఁ భజింపగని విస్తార స్తుతుల్ జేసి రే
నిల నిన్నెట్లు నుతింతునంచనక నేనుఁ స్తోత్రముం జేసెదఁ
లలితంబంచు దలంచి గైకొనుట్టకై లక్ష్మీశ కేళోత్స్పదఁ॥ ౧౪

శా॥ తాపింఛద్రుమకోరకాకృతి జనత్రాసార్తి సంహారుడై
దాపత్రయ్యబ్ధి వీడి శ్రాత్మ జగత్త్రాణుండు త్రైవిక్రమా
ఖ్యాపాస్త ప్రబలారిజాతు డఖిలవ్యాప్తుండు శ్రీమంగళా
ద్రి ప్రాశస్త్యగిరీశుడై నృహరి సద్దేవుండు ప్రోచుగా కృపన్॥ ౧౩

తే॥ గీ॥ పక్షిపతియును మర్కటపతియు నీదు
పాదయుగమని తద్ధర్మమూదనేము
నీవు నఖరాయుధుండవై నెగడితిలను
శరమృగేంద్రాకృతి వహించి నలిననాభ॥ ౧౪

కం॥ కృతయుగమున నమృతంబును
గత త్రేతను రాజ్యమవతికాలమునందున్
వితతంబుగ క్షీరంబును
ఘట పానకము గలిని మరిగితి॥ ౧౫

తే॥ గీ॥ సీతమహిమను వర్ణింప నిర్ణయించి
హర విరించి ముఖ్యామరు లాది సురలు
గనగ నిరత వేదముల్ గాంచి వెదకి
గాన లేకను మరలెను కంజనేత్ర॥ ౧౫

కం॥ నిష్కర్మ్ము లెల్ల నీయా
విష్కరణంబునను జేసి వెలయుదురు మునుల్
నిష్కారణంబ గతిక్ బ
హిష్కారము బొందుదుర్ ప్రవృత్తిపరులిలన్॥ ౧౬

తే॥ గీ॥ కృతయుగంబునః గరిరాజుః గృపను బ్రోచి
త్రేతను విభీషణుని బ్రోచి త్రికరణముల
ద్వాపరంబున బ్రోచితో ద్రౌపదిసతి
కలియుగంబున బ్రోతువు భక్తుల హరీ॥ ౧౭

కం॥ నీవు ప్రసన్నుడవై నను
రావు భయంబులు స్వదోషరాసులవలనన్
పోవు భయంబులు భవులకు
నీవిల సత్ప్రేమశ్లోక నృహరి మురారీ॥ ౧౦

తే॥ గీ॥ స్వామి నన్నేడవాడను సకలదోష
సంయుతుండంచును మదలోభ శాశ్వతుడని
నిఖిలసుగుణనిధియని నెనరుమాని
వీడు మనవాడయని బ్రోవు వేడ్క-మీర॥ ౧౧

తే॥ గీ॥ నన్నె యవనేల నీక్షాంతినైజముగద
దోషమున్నను నుండనీ దోషమేమి
సేయు మనలను వనవె ముక్తినివాస
తోషభాగ్యుండవందురు దొరలు నిన్ను॥ ౧౩

కం॥ కాకాసురు రక్షించిన
నీకును రోషంబుగలదె నిజజనులయెడన్
ప్రాకటశాంతగుణుండవు
నాకలుషములెల్ల బాపు నరహరిదేవా। ౨౪

తే॥ గీ॥ మంగళాద్రి నృసింహ నామానసంబు
నిర్భరంబయి నీ దెస నిలిచెగాన
దైత్యసూనుని రక్షించు దయదలిర్ప
నన్ను రక్షింపుమో దేవ నయమువీర। ౨౫

తే॥ గీ॥ నీనివాసంబు యోగుల నెమ్మనముల
మంగళాద్రిగుహామధ్య మరిగి దేవ
అలయశోదస్తన్యంబు లలరుమధుర
పానగుడతోయ మందానమానవీవు॥ ౨౬

గీ॥ ప్రాస్వశృంగుని మంగళాచార్యవరుని
జేసి తన్మానసంబు నివాసముగను
జేయదలచి గుహాంతర సీమనుండు
పానకనృసింహదేవ మాం పాహి పాహి॥ ౨౭

కం॥ శేషాద్రియు ముక్త్యాద్రియు
నీతంబుగ ధర్మశైలనేరమునుచు స
ద్వాతంబు బలుకజేసియు
ఖ్యాతిని గలిగించితౌర కలికినృసింహా॥ ౨౮

తే॥ గీ॥ మంగళాద్రియటంచును మహిమగల్గు
పర్వతంబు గనంజాలు ప్రజలకెల్ల
భక్తిముక్తులు గలిగించు భోగనార
సింహదేవ ననుంగావు సిద్ధముగను॥ ౨౯

తే. గీ. నీకు శుభమగుగాకంచు నెమ్మిబలుక
నెంచెద మదీయదోషముల్ హెచ్చరింప
బలికెద శుభంబునీకు నోపరమపురుష
విష్ణుచిత్తార్య వాక్యము ల్విస్తరించి॥ ౧౦



ప్రకటన.



మాముద్రాక్షరశాలయందు వెలకు దొరకు పుస్తకములు

1 ఊర్ధ్వపుండ్రవిధి

2 ధాటీపంచకము

3 వీరనారాయణ భుజంగశతకము

4 దక్షిణోత్తర గోత్రగ్రహణము - ఇది బ్రహ్మశ్రీ గుండూరు వెంకట శివకవి విరచితము

5 మహాకవి కాళిదాసనాటకము ఇది బ్రహ్మశ్రీ నారపరాజు లక్ష్మీకాంతకవి విరచితము 0-8-0

6 దివ్యదృష్టి.

7 గోదాకళ్యాణము హరికథారూపము (శ్రీ ఆండ్రాళ్లమ్మగారి రచితము)

10567